CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 124 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 9 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :124 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 9 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 124 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 9 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :124 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 9 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# అది పిచ్చి పని...

## అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

- అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం
- తొలిదశ భూములనే అభివృద్ధి చేయలేదని విమర్శ
- 50 వేల ఎకరాలకే లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్న
- చంద్రబాబు, ఆయన బినామీల కోసమే ఈ ప్లాన్ అని ఆరోపణ
- రాజధాని పేరుతో రైతులను వంచిస్తున్నారని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు.తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల
కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమరావతిని జగన్ అడ్డుకోలేరు

- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- అవగాహన లేకుండా అమరావతిపై జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కూడా సున్నా అవుతాయని హెచ్చరిక
- మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- భూసమీకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు."ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు

వివరాలు 7లో..



## తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలి

- టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మకు అత్యవసర శస్త్రచికిత్స
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి నారా లోకేశ్
- న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు తిలక్ వర్మ దూరం
- ప్రపంచకప్‌లోనూ ఆడటంపైనా నెలకొన్న సందేహాలు

పెన్ పవర్ డెస్క్:టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలని

వివరాలు 7లో..

## 'అన్వేష'తో 2026కి శ్రీకారం... మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో




- 2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
- ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా జుూా-చీ1 ఉపగ్రహ ప్రయోగం
- వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహం
- ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడా
- స్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ-ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శన

వివరాలు 7లో..

## ఖాళీ అవుతున్న హైదరాబాద్... కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



- సంక్రాంతి సెలవులకు సొంతూళ్లకు పయనమవుతున్న జనాలు
- జనసంద్రాన్ని తలపిస్తున్న రైల్వే స్టేషన్లు
- ఇప్పటికే 150 ప్రత్యేక రైళ్లను అనౌన్స్ చేసిన దక్షిణ మధ్య రైల్వే

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవు లు ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో నివసిస్తున్న

వివరాలు 7లో..

## టేస్ట్ చాలా బాగుంది...

### హల్వా రుచి చూసిన చంద్రబాబు

- గుంటూరు శివార్లలో సరస్ - డ్వాక్రా బజార్ ను సందర్శించిన చంద్రబాబు
- ఒక స్టాల్లో మాడుగుల హల్వాను రుచి చూసిన సీఎం
- ఇతర స్టాళ్లలోని ఉత్పత్తులను పరిశీలించిన వైనం



పెన్ పవర్ డెస్క్:గుంటూరు నగర శివార్లలో నిర్వహిస్తున్న 'సరస్ ఎగ్జిబిషన్ – అఖిల భారత డ్వాక్రా బజార్' ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈరోజు అక్కడకు వెళ్లిన ముఖ్యమంత్రి ప్రదర్శనలో భాగంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను స్వయంగా

వివరాలు 7లో..

## నేటి నుంచి పిఠాపురంలో పవన్ కల్యాణ్ పర్యటన... సంక్రాంతి సంబరాలకు శ్రీకారం

- పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడు రోజుల పర్యటన
- 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పేరుతో వేడుకలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- జిల్లాలో శాంతిభద్రతలపై అధికారులతో సమీక్షా సమావేశం
- మూడు రోజుల పాటు ఘనంగా తెలుగు సంస్కృతీ సంప్రదాయాల ప్రదర్శన



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన సొంత నియోజకవర్గంలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు.నేటి నుంచి (శుక్రవారం) మూడు రోజుల పాటు ఆయన పిఠాపురంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు, 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పేరుతో ముందస్తు సంక్రాంతి సంబరాలను

వివరాలు 7లో..

## తిరుమల రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష..



పెన్ పవర్ డెస్క్:రథసప్తమి వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం ముస్తాబవుతోంది. జనవరి 25న జరగనున్న వేడుకల ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం (జనవరి 08) సమీక్షా సమావేశం నిర్వహించారు. వేడుకల వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే.. రథ సప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

వివరాలు 7లో..



## అమెరికా నౌకలను ముంచేస్తాం... రష్యా ఎంపీ వార్నింగ్

- వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా
- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్
- ఇది సముద్రపు దొంగతనమంటూ రష్యా తీవ్ర విమర్శ
- వెనెజువెలాపై ఆంక్షల అమలులో భాగంగానే ఈ చర్య

పెన్ పవర్ డెస్క్:వెనెజువెలాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో

వివరాలు 7లో..

## డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష



- హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులు
- నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి
- ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు

వివరాలు 7లో..

# సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 08 పెన్ పవర్.** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్.కురుపాం నియోజకవర్గం,జియ్యమ్మవలస మండలం చినమేరంగి గ్రామానికి చెందిన సిరిపురం సుందరమ్మ అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ క్రమంలో రూ.53,068/- విలువైన చెక్కును గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలు అనారోగ్యం వంటి ఆపద్బాంధవ పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జియ్యమ్మవలస మండల కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# ఎస్ఎస్‌సీ బోర్డు డీఈఓకు ఏఐఎస్ఎఫ్ వినతిపత్రం

**ప్రైవేట్ పాఠశాలల అక్రమ అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,జనవరి 08 :** ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ ఎన్. ప్రేమ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు మాట్లా డుతూ, విశాఖపట్నం పరిధిలోని అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వం అధికారికంగా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించకముందే 2026 27 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మి షన్లు చేపడుతున్నాయని ఆరోపించారు.వివిధ ప్రాంతాల్లో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం, మె రిట్ స్కాలర్‌షిప్ టెస్టుల పేరుతో ప్రచారం చేయ డం, పీఆర్‌ఓల ద్వారా తల్లిదండ్రులను మభ్యపె ట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపా రు. ఇవన్నీ పూర్తిగా విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. గుర్తింపు లేకుండా, ని బంధనలను అతిక్రమిస్తూ ప్రచారం చేసి అడ్మిష న్లు నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఫౌండేషన్, ఒలింపియాడ్ కోర్సుల పేరుతో విద్యార్థులను రాత్రి 7 గంటల వరకు పాఠశాలల్లోనే ఉంచి, శారీరక వ్యాయామానికి అవకాశం లేకుండా తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. అనుమతులు లేకుండా కమర్షియల్ భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ, అక్రమంగా హాస్టళ్లను కూడా నడుపుతున్న పా ఠశాలలపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఆయా పాఠశా లల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డీఈఓకు స్పష్టం చేశారు.దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, అన్ని పాఠశాలలకు స్పష్టమైన ఆదే శాలు జారీ చేస్తామని తెలిపారు. విద్యాశాఖ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన నిఘా ఏర్పాటు చేసి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శేఖర్‌తో పాటు నాయకులు గణేష్, నూతన్, జయరామ్ పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమగ్ర సమీక్ష

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 08:** జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల పురోగతి, వివిధ శాఖల కార్య కలాపాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమగ్రంగా సమీక్షించారు. జనవరి 9వ తేదీన జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్ష తన జరగనున్న జిల్లా సమన్వయ సమావేశం డీఆర్సీ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో అన్ని శాఖల అధికా రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

గత డీఆర్సీలో చర్చించిన అంశాలు, అప్పట్లో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలయ్యా యన్న విషయాన్ని కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన జీవోల అమలు పరిస్థితి, ఇప్ప టివరకు సాధించిన లక్ష్యాలపై లోతైన విశ్లేషణ చేశారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, రెవెన్యూ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న పథకాల తాజా స్థితిగతులపై అధికారులను నివేదికలు ఇవ్వాలని ఆదేశిం చారు.అలాగే సంక్షేమ శాఖల ద్వారా అమలవు తున్న కార్యక్రమాలు, లక్ష్య సాధన కోసం చేప డుతున్న కార్యాచరణ ప్రణాళికలు, అందుతు న్న ఫలితాలను సూక్ష్మంగా సమీక్షించారు. ప్రాధాన్య అంశాలను గుర్తించి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహనతో పక్కా నివేదికలు సిద్ధం చేసుకోవాలని, సమావే శాల్లో స్పష్టమైన సమాచారం అందించాలన్నా రు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాజంగిలో అడవిలో నిప్పు మనుగడకే ముప్పు అవగాహన సదస్సు

**తాజంగి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎరుకులమ్మ**




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 8:-** చింతపల్లి మండలంతాజంగి సెక్షన్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన (ఫైర్ అవేర్నెస్) కార్యక్రమాన్ని గురువారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. చింతపల్లి రేంజ్ తాజంగిఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి.ఎరుకులమ్మ, తాజంగి పంచాయతీ సర్పంచ్ మహేశ్వరి, స్థానిక ఎంపీటీసీ, పీసా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై అటవీ అధికారులతో కలిసి తాజంగి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ ఎరుకులమ్మ మాట్లాడుతూ, వేసవి కాలంలో అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు ప్రకృతికి తీరని నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక చిన్న నిప్పు రవ్వ వల్ల ఎగిసిపడే మంటలు కళ్ల ముందే వేల ఎకరాల అటవీ సంపదను బుగ్గిపాలు చేస్తాయని, ఈ ప్రమాదాల వల్ల దశాబ్దాల కాలంగా పెరిగిన విలువైన కలప వృక్షాలు నశించడమే కాకుండా భూమిలోని సహజ సిద్ధమైన తేమ ఆవిరైపోయి నేల నిస్సారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మన్యంలో లభించే అరుదైన, విలువైన ఔషధ మొక్కలు కాలిపోవడం వల్ల ఆయా జాతులు శాశ్వతంగా అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేవలం వృక్ష సంపదకే కాకుండా, అడవిని నమ్ముకున్న వన్యప్రాణులకు ఈ కార్చిచ్చు మరణశాసనంగా మారుతోందని, జంతువుల ఆవాసాలు ధ్వంసమవ్వడం వల్ల అవి ప్రాణభయంతో జనావాసాల్లోకి వస్తున్నాయని వివరించారు. పక్షుల గుడ్లు, చిన్న చిన్న ప్రాణులు మంటల్లో చిక్కుకుని చనిపోవడం వల్ల జీవవైవిధ్యం దెబ్బతింటుందని, ఇది భవిష్యత్ తరాలకు ఎంతో నష్టమని గ్రామస్తులకు స్పష్టం చేశారు. "అడవికి నిప్పు – పర్యావరణానికి ముప్పు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని, అడవిని రక్షించడంలో ప్రజలంతా అటవీ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు కె. విశ్వనాథం, యు. హిమబిందు, ఇతర అటవీ సిబ్బంది పాల్గొని అటవీ సంరక్షణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.

# డంపింగ్ యార్డ్‌లో చెత్త కుప్పలు

**అధికారుల అలసత్వంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఫైర్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 8 :** కొత్త రోడ్డు వద్ద గల డంపింగ్ యార్డ్‌ను దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. యార్డ్‌లో భారీగా పేరుకుపోయిన చెత్త, వ్యాపి స్తున్న దుర్వాసనపై స్థానిక సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా చెత్త తరలింపులో జాప్యానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు.అయితే అధికారుల నుంచి స్పష్టమైన సమాధానాలు లభించకపోవ డంతో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాల్లో దుర్వాసన కారణంగా ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నప్పటికీ బాధ్య తారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. డం పింగ్ యార్డ్‌లో చెత్త తరలింపుకు వాహనాలు అందుబాటులో ఉన్నా అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా రు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేలా వెంటనే చెత్తను తరలించి, శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పండుగ వేళ సేవా హృదయం.

**వైసీపీ కార్యాలయ సిబ్బందికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,జనవరి 8:** పండుగ వేళ తన ఉదారతను మరోసారి చాటుకున్నారు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజ కవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్. విశాఖపట్నం జిల్లా వైసీపీ పార్టీ కార్యా లయంలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ సిబ్బందికి సంక్రాంతి పండుగ ఖర్చుల నిమిత్తం ఆయన స్వంత నిధులతో రూ.11,000/- ఆర్థిక సా యం అందజేశారు.గురువారం ఉదయం దక్షిణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది కుమార్, స్వర్ణలతలక ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సంద ర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగైన సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.వైసీపీ పార్టీ కార్యాల యంలో కుటుంబ సభ్యుల్లా పనిచేస్తూ నిరంత రం సేవలందిస్తున్న హౌస్ కీపింగ్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. పార్టీ కార్యా లయ శుభ్రత, నిర్వహణలో వారు చూపిస్తున్న అంకితభావాన్ని గుర్తించి, వారి మంచి చెడ్డలను చూసుకోవడం పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు అధ్యక్షతన విశాఖలో జరుపుకునే సంక్రాంతి వేడుకల్లో, పార్టీ శ్రేణులతో పాటు మన కోసం పనిచేసే సిబ్బంది కూడా ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నదే తమ ఉద్దేశమని వాసుపల్లి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లండ రమణ, అరుగుల రాజు, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



మండల వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 08.** ప్రభుత్వంపై నిరంతర పోరాటాల ఫలితమే పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ అన్నారు. మండలంలో గల కరీముక్కిపుట్ పంచాయితీ, గాదెలబంధ, బొండాపుట్ గ్రామాలలో గురువారం మండల అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. మండలంలో ఎన్నోపోరాటాల పలితంగా ప్రభుత్వాలు స్పందించి రీ సర్వేలు నిర్వహించి, పలు గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుందన్నారు. పట్టాలు విభజన అవ్వకపోతే రైతుభరోసా, రేషన్ కార్డు, పింఛను వంటి ప్రభుత్వ పథకాలు అందకుండా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. అదేవిధంగా మండలంలో మిగిలిన గ్రామాలలో రీ సర్వే నిర్వహించి జాయింట్ పట్టాలు విభజన చేయాలని వైస్ ఎంపీపీ డిమాండ్ చేశారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ , వీఆర్వో, సర్వేయర్, అర్జున్, రాంప్రసాద్, నీలకంఠం పాత్రో, లక్ష్మణ్, గాదెలబంద, బొండాపుట్ గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ లో ప్రభుత్వ నర్సుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



ఆటపాటలతో అలరించిన స్థానిక నర్సులు

స్టేజ్ పై సంక్రాంతికి సంబంధించిన పలు స్కిట్లను ప్రదర్శించిన నర్సులు

**విశాఖ పెన్ పవర్ జనవరి 8:** కేజీహెచ్ లో ప్రభుత్వ నర్సులు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్రాంతి యొక్క విశిష్టతకు సంబంధించిన పలు స్కిట్లను స్థానిక నర్సులు స్టేజ్ పై ప్రదర్శించారు. అదేవిధంగా సంస్కృతి సాంప్రదాయాలకనుగుణంగా నిర్వహించబోయే సంక్రాంతి యొక్క విశిష్టకు సంబంధించిన అంశాలను ఆటపాటలతో నర్సులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం ఉద్యోగరీత్యా అనేక ఒత్తిడిలో ఉన్నప్పటికీ ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు మహిళలకు బహుమతులను అందజేశారు .కార్యక్రమంలో స్థానిక కేజీహెచ్ సూపరిండెంట్ శ్రీమతి వాణి , ప్రిన్సిపాల్ శ్రీమతి సంధ్య , డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ వాసవి లత , అడ్మినిస్ట్రేటివ్ రమణ , నర్సింగ్ పద్మావతి, కుమారి, అమ్మనమ్మ, స్థానిక అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగా భవాని , కార్యదర్శి వరలక్ష్మి , కోశాధికారి వంశీ , ఈ సి పద్మజ, వినీలా, గౌరీ, శాంతి, ఇతర సంఘం పెద్దలు, వివిధ విభాగాల డాక్టర్లు, నర్సులు పాల్గొన్నారు....

# గ్రంథలయానికి క్రీడా సామాగ్రి అందజేసిన వైస్సార్సీపీ అధ్యక్షుడు



**కూర్మన్నపాలెం : పెన్ పవర్ , జనవరి08:** జీవీఎంసీ 87 వార్డు పరిధి కణితి కళింగ వీధి గాంధీ బొమ్మ జంక్షన్లో ఉన్న గాంధీజీ గ్రంథలయానికి వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద, గ్రామ కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో గ్రంథలయంలో బుక్స్ మరియు పిల్లలకు చెస్సు క్యారం బోర్డు వాలీబాల్ కిట్టులను గ్రంథలయం పెద్దలకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దలు పిల్లలకు ఎంతో మేలు చేసే క్రీడా సామాగ్రిని అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే గ్రంథలయంలో మరిన్ని బుక్స్ మరియు ఇతర క్రీడా సామాగ్రి అంద చేయడానికి ముందుకు వస్తున్నారని పెద్దలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ముత్తు ప దామోదర్ బొడ్డ సన్యాసిరావు దగ్గుపా దానప్పలో ప్రకట శంకర్రావు బొడ్డ వెంకట సూరి పూడి శ్రీనివాస్ కొన్న నారాయణ. బొడ్డ సూరిబాబు ప్రగడ గోవిందరాజులు గుర్నా రామారావు దాకా సత్తిబాబు మార్పు గోవిందా కొన్నా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమికొడదాం

- ఒక్కసారి వాడి పడెసె ప్లాస్టిక్ వద్దే వద్దు.
- పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత.
- రావిరాల శృతి శ్రీ, జిల్లా సమన్వయకర్త, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్




**విశాఖ పెన్ పవర్ జనవరి 8**
ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమి కొడదాం అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ విశాఖపట్నం జిల్లా ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ విభాగం సమన్వయకర్త రావిరాల శృతి పేర్కొన్నారు. గురువారం ఉదయం కంచర పాలెం దగ్గర గాంధీ నగర్ లో ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వాడవద్దు అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ స్వచ్ఛాంధ్ర లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ వల్ల కలిగే లాభాలు వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు.
గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ ఒక్క సారి వాడి పడెసె ప్లాస్టిక్ వాడ వద్దని పిలుపునిచ్చారు. ఒక్క సారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల సమస్త జీవరాశికీ నష్టం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం దానిని నిషేధం విధించింది అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ కృష్ణ కుమారి గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి, ప్లాస్టిక్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధి పడాల కళ్యాణి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## మట్టి పాత్రల తయారీదారులకు ప్రభుత్వ ఆదరణ అవసరం

మండల పేసా ఫోరం కార్యదర్శి, జనసేన నేత గబులంగి గణేష్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 6:** గ్రామీణ ప్రాంతాల్లో అంతరిస్తున్న సంప్రదాయ చేతి వృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మండల పేసా ఫోరం కార్యదర్శి, జనసేన పార్టీ నేత గబులంగి గణేష్ అన్నారు.గ్రామాల పర్యటనలో భాగంగా గూడెం కొత్తవీధిలో కుమ్మరి కుండల తయారీ రైతులను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక ప్లాస్టిక్ మరియు లోహ పాత్రల వినియోగం పెరగడం వల్ల సంప్రదాయ కుండల తయారీ వృత్తి క్రమంగా కనుమరుగవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్లాస్టిక్, లోహ పాత్రల వాడకం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, మట్టికుండల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు.కుండల తయారీపై ఆధారపడిన రైతులు జీవనోపాధి కోల్పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. సంప్రదాయ చేతి వృత్తులను ప్రోత్సహించేలా సబ్సిడీలు, మార్కెటింగ్ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ బలుపుల (ఎలక్ట్రిక్ పోల్స్) పనుల పురోగతిని గబులంగి గణేష్ పరిశీలించి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రింతాడ పంచాయతీ జనసేన పార్టీ కోశాధికారి బ్రహ్మాజీ పడాల్, కూటమి నాయకుడు వంద్రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునికి ఘన సన్మానం.

**గుమ్మలక్ష్మీపురం జనవరి 08 పెన్ పవర్.** ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం చేసిన తల్లిదండ్రులు.మండలం లో దుడ్డుఖల్లు పంచాయితీ దాదుపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బి.మణికంఠ,ఏ.వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం నాడు.గతంలో పనిచేసి వేరే పాఠశాలకు బదిలీగా వెళ్లిన ఉపాధ్యాయుడు తోయక జగదీష్ చంద్రబాబు సేవా భావాన్ని గుర్తించి ప్రస్తుత విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు,తల్లిదండ్రులు ఘనంగా సన్మాన చేశారు.విద్యార్థులకు విద్యతోపాటు అనేక బోధనాలు చేస్తూ పాఠశాల ఆవరణని ఒక చక్కటి వాతావరణంగా తీర్చిదిద్ది బడి అంటే ఒక దేవాలయం అని అనేలా చేసి,భవిష్యత్తులో ఎదగాలంటే విద్యను ఏ విధంగా కొనసాగించాలి సమాజం పట్ల ఎలా వ్యవహరించాలని.విద్యార్థులకు బోధించిన గొప్ప వ్యక్తి ఆయన,విద్యార్థుల్లో ఉన్న చురుకుదనం విద్య పట్ల శ్రద్ధ,ఉపాధ్యాయులంటే భక్తి,తల్లిదండ్రులన్న గౌరవం,ఉందంటే దానికి మూల కారణం ఉపాధ్యాయులే అని అంతటి గొప్ప వ్యక్తిని సన్మానించడం మాకు ఎంతో ఆనందంగా గర్వంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ మేరకు తోయక జగదీష్ చంద్రబాబు మాట్లాడుతూ.విద్యార్థుల పై చూపించిన సేవా భావాన్ని గుర్తించి నన్ను అభినందించిన నాతోటి ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలన్నారు.విద్యార్థులు అంటే రేపటి పౌరులు,ఉపాధ్యాయులైన మా మీద ఎంతో నమ్మకముతో విద్యార్థులను మా వద్దకు పంపిస్తున్నారు వారిని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయనఅన్నారు.నాతోటి ఉపాధ్యాయ సోదరులు వెంకట్ నాయుడు, మణికంఠ,కూడా విద్యలో ఎంతో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులని,మీ గ్రామ నికి ఇలాంటి ఉపాధ్యాయులు రావడం మీకు మీ పిల్లలకు ఎంతో అదృష్టంగా భావించాలని ఎందుకంటే విద్యార్థులను చూస్తే బోధించే ఉపాధ్యాయులు ఎటువంటి వారో మనము గుర్తించవచ్చని అంతటి విద్యాబోదులు మీ పాఠశాలకు వచ్చారని ఆయన విద్యార్థి తల్లిదండ్రులకు మరొక్కసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## ప్రోటోకాల్ ప్రశ్నిస్తే అభివృద్ధి పేరుతో మాట మార్చడం హాస్యాస్పదం..!

- ప్రోటోకాల్అభివృద్ధి తేడా తెలియని జీ.కే.వీధి కూటమి నాయకులు!
- అధికారులకు సమాచారం ఇచ్చిన పత్రం ఏది? వైకాపా నేతల ప్రశ్న




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 8:** గూడెం కొత్త వీధి కూటమి నాయకులకు ప్రోటోకాల్ అంటే ఏమిటో కూడా తెలియక అభివృద్ధి అడ్డుకుంటున్నారని నిందలు మోపడం అత్యంత హాస్యాస్పదమని గూడెం కొత్తవీధి వైకాపా మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ తీవ్రంగా విమర్శించారు.వారు మాట్లాడుతూ.. అభివృద్ధికి వైకాపా ఎప్పుడూ అడ్డుకాలేదని స్పష్టం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయకుండా శంకుస్థాపన కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారన్నదే తమ ప్రశ్న అని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాధనంతో జరుగుతాయా లేదా కూటమి నాయకుల జేబుల నుంచి ఖర్చు చేస్తున్నారా అని ప్రశ్నించారు.కూటమి నాయకులకు రాజ్యాంగ హక్కులు, చట్టాలు వర్తించవా? ఇది ప్రజాస్వామ్య దేశమా? లేక నియంత పాలనగా భావిస్తున్నారా? అని వైకాపా నేతలు నిలదీశారు. దేశాధ్యక్షుడైనా సరే గ్రామానికి వచ్చేముందు స్థానిక సర్పంచ్ను సంప్రదించాల్సిన ప్రోటోకాల్ ఉంటుందని తెలియదా? అని ప్రశ్నించారు.ప్రజలు రెండుసార్లు తిరస్కరించిన పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి ఇంకా అధికార దాహం తగ్గలేదని విమర్శించారు. ఆమె ప్రజల్లో గుర్తింపు పొందుతున్నారంటే అది పూర్తిగా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వల్లేనని గుర్తుంచుకోవాలని అన్నారు. ఇటువంటి ఒంటెద్దు పోకడలతో ముందుకు వెళ్తే ప్రజలు ఇకపై మెచ్చరని హెచ్చరించారు.అధికారం శాశ్వతం కాదు ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం కూటమికి ఉండవచ్చని, కానీ స్థానికంగా ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ వంటి పదవుల్లో వైకాపా ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. అధికారం శాశ్వతం కాదని, 2029లో వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రోటోకాల్ ఉల్లంఘనపై ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించడం సరికాదని, ముందు కూటమి నాయకులు ప్రోటోకాల్పై అవగాహన పెంచుకోవాలని, అవసరమైతే మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తమ నాయకులకు శిక్షణ ఇవ్వాలని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## గాజువాక సమత రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎలిప్టికల్ ఫిట్నెస్ మిషన్ అందజేత



**గాజువాక: పెన్ పవర్, జనవరి 08:** మహా విశాఖ నగరపాలక సంస్థ 72వ వార్డు గాజువాక సమత రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గాజువాక నడిపూరు జిల్లా ప్రాథమిక పాఠశాలకు ఎలిప్టికల్ ఫిట్నెస్ మిషన్ అందజేశారు. రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఫిట్నెస్ మిషన్ ఖరీదు 25 వేల రూపాయలని ఇది గర్ల్స్ అండ్ బాయ్స్ ఇద్దరూ యూస్ చేయడానికి పనిచేస్తుందని ఒకేసారి ముగ్గురు దీన్ని ఉపయోగించ వచ్చని దీనివలన ఆరోగ్యరిత్యా 11 రకాల ఉపయోగాలు ఉంటాయని చదువుతోపాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పులి రమణా రెడ్డి మరియు స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పరికరం మా పిల్లలకు చాలా ఉపయోగపడుతుందని రోటరీ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు లక్ష్మణరావు, హిమంత్, సూర్యనారాయణ, కృష్ణవేణి, వెంకట్రావు మరియు టీచర్స్ పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య బలోపేతమే లక్ష్యం

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు సామాజిక బాధ్యత నిధుల సహకారం






**ములగాడ, పెన్ పవర్, జనవరి 08 :** ప్రాథమిక విద్యకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ గణబాబు పేర్కొన్నారు. 59వ వార్డు కొత్త నక్కవానిపాలెంలోని గ్రేటర్ విశాఖపట్నం ము న్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో గురు వారం ఉదయం పాఠశాల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు.ఐడీబీఐ బ్యాంకు సామాజిక బాధ్యత నిధులలో భాగంగా పాఠశాలకు వి ద్యుత్ దీపాలు, గాలివానలు, అలమారలు, కుర్చీలు, కార్యాలయ మెజ్జాలు, త్రాగునీటి శుద్ధి యంత్రాలు వంటి సామగ్రిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పాఠ శాలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే గణబాబు మాట్లాడుతూ, త్వరలోనే పాఠ శాలకు నూతన భవన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేసి పాఠశాలలో విద్యా ర్థుల చేరికలను పెంచాలని సూచించారు. ప్రభు త్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడ మే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన పశ్చిమ నియోజ కవర్గ బాధ్యతాధికారి అంగ ప్రశాంతి, ఐడీబీఐ బ్యాంకు సీనియర్ ప్రధాన నిర్వాహకుడు కన్వా డీబ్ దాస్, సహాయ ప్రధాన నిర్వాహకుడు మోసిమి జెన, గాజువాక శాఖ నిర్వాహకుడు సూరిశెట్టి రమాశంకర్, టీఎన్టీయూసీ అధ్య క్షుడు నక్క లక్ష్మణ్ రావు, ఊరుకుటి హరి, పూడి విజయభాస్కర్, జగ్గమ్మ శ్రీను, ఆకుల శ్రీను, రాంబాబు, మిత్తిరెడ్డి శంకర్, దేవర ఈశ్వరరావు, ఆడారి శ్రీను, మహిళా నాయకు లు లక్ష్మి, కుంచమ్మ, పొట్నూరు లక్ష్మి, విద్యా ర్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్కు కుర్చీల విరాళం

- సేవాభావంతో ముందుకొచ్చిన దంపతులు
- తల్లి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 8 :** జీవీఎంసీ 91వ వార్డు, గోపాలపట్నం, లక్ష్మీనగర్ ఈ బ్లాక్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పనిచేస్తున్న భవిత సెంటర్కు సంతోష్ నగర్కు చెందిన ఆసిపు మోహన్ రావు, లత దంపతులు 15 కుర్చీలను విరాళంగా అందజేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు నేలపై కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్న పరిస్థితిని గమనించిన ఆసిపు మోహన్ రావు, లత దంపతులు వారికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆసిపు మోహన్ రావు తల్లి రెండవ వర్ధంతి సందర్భంగా కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రభాకరరావుకు, భవిత సెంటర్ ఉపాధ్యాయుడు ఎం.మోహన్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతల సేవాభావం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.
ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు కొత్తగా అందిన కుర్చీలపై కూర్చొని విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. దీని వల్ల వారికి చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయుడు ఈ సేవా కార్యక్రమానికి స్పందించిన ఆసిపు మోహన్ రావు దంపతులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రభాకరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టి.చిరంజీవి, ఐఈఆర్ టీలు ఎం.మాధవి, పి.ధనలక్ష్మి, ఆయా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట పంచాయతీలో మూడు గ్రామాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు



**హుకుంపేట, పెన్ పవర్,జనవరి 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ పరిధిలోని డి.చింతల వీధి, దిగుడు పుట్టు, దాలి గుమ్మడి గ్రామాల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు సర్పంచ్ సమిడ పూర్ణిమ తెలిపారు.పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి సర్పంచ్ సమిడ పూర్ణిమ ప్రత్యక్ష పర్యవేక్షణలో మూడు గ్రామాల్లో పూర్తిగా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో రాత్రి వేళ భద్రత, రాకపోకలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.ఇంకా హుకుంపేట గ్రామంలో కూడా మిగిలిన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు పనులను త్వరలో పూర్తిచేస్తామని సర్పంచ్ పూర్ణిమ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమిడ పూర్ణిమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, వార్డు సభ్యుడు కొంతిలి బాలన్న, పేసా కమిటీ సభ్యులు వీర్రాజు, వీఆర్పీ రామయ్య, మాజీ వాలంటీర్ రాజారావు, గ్రామస్తులు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ కాఫీ గింజల నాణ్యతపై జీసీసీ అధికారుల పరిశీలన

- గిరిజన రైతులు దళారుల మోసాలకు గురికావద్దు:
- డివిజనల్ మేనేజర్ సింహాచలం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 7:**గూడెం కొత్తవీధి మండలంలోని గిరిజన రైతులు ఉత్పత్తి చేస్తున్న ఆర్గానిక్ కాఫీ గింజల నాణ్యతను, ఎండబెట్టే విధానాన్ని చింతపల్లి డివిజనల్ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మేనేజర్ సింహాచలం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జీ.కే.వీధి జీసీసీ బ్రాంచ్ మేనేజర్ కుడుముల రాజబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని మారుమూల గ్రామాలైన సిరిబాల, అరటి చెట్లవీధి, పనసాలలోది, వంచుల గ్రామాల గిరిజన రైతుల వద్ద ఉన్న ఆర్గానిక్ కాఫీ గింజలను అధికారులు పరిశీలించారు. కాఫీ గింజల నాణ్యతను కాపాడేందుకు సరైన ఎండబెట్టే విధానాన్ని పాటించాలని రైతులకు సూచించారు.గిరిజన సహకార సంస్థ ద్వారా రైతులకు మేలు కలిగే విధంగా కాఫీ గింజలను అధిక రేట్లతో కొనుగోలు చేస్తున్నామని డివిజనల్ మేనేజర్ సింహాచలం తెలిపారు. అందువల్ల రైతులు తమ ఉత్పత్తిని జీసీసీ సంస్థకే విక్రయించాలని కోరారు.దళారుల మోసాలకు దూరంగా ఉండాలి.అధిక ధరలు ఇస్తామంటూ తూనికల్లో తేడాలు పెట్టి మోసం చేసే దళారుల మాటలు నమ్మి రైతులు నష్టపోవద్దని హెచ్చరించారు. గిరిజన రైతుల శ్రేయస్సే లక్ష్యంగా జీసీసీ పనిచేస్తోందని, ప్రభుత్వ మద్దతుతో న్యాయమైన ధరలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

# రింతాడ జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్‌లో హెచ్‌బీ స్క్రీనింగ్ పరీక్షలు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 8:**అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గూడెం కొత్తవీధి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఋషశ్రీ ఆధ్వర్యంలో రింతాడ1 సబ్‌సెంటర్ పరిధిలోని రింతాడ జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్‌లో హెచ్‌బీ (హిమోగ్లోబిన్) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 364 మంది విద్యార్థినులకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించగా, తక్కువ రక్తహీనత ఉన్న విద్యార్థినులకు ఐరన్ మాత్రలు వాడాలని సూచించారు. అలాగే పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని వైద్య సిబ్బంది వివరించారు.ప్రతి గురువారం విద్యార్థినులకు ఐరన్ మాత్రలను ఆశా కార్యకర్తల సమక్షంలో అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండేందుకు శారీరక వ్యాయామం చేయాలని, సమతుల ఆహారం తీసుకోవాలని పలు ఆరోగ్య సూత్రాలను బోధించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఎస్.తనూజ, హెల్త్ అసిస్టెంట్ ఎం.సత్యనారాయణ, సచివాలయం ఏఎన్ఎం ఎస్.పద్మ, జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్ ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, వార్డెన్ గంగాభవాని, హాస్టల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామనపల్లిలో రైతులకు 90శాతం రాయతీపై వేరుశెనగ విత్తన పంపిణీ

జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం కింద పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 8:**గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి గ్రామంలో గురువారం జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం కింద రైతులకు 90 శాతం రాయతీపై వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి. తిరుమల రావు, మండల వ్యవసాయ అధికారి డి.గిరి బాబు, గ్రామ సర్పంచ్ కె.రామకృష్ణ, కూటమి నాయకులు బాలరాజు, పల్లంనాయుడు, మునసాబు నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ నిపుణులు రైతులకు విత్తన వినియోగం, పంట నిర్వహణ మరియు వాతావరణానికి తగిన సాగు పద్ధతుల గురించి వివరించారు.

# బుడ్డివలసలో 'మీ భూమిమీ హక్కు'



**పద్మనాభం, పెన్ పవర్, జనవరి 08 :**పద్మనాభం మండలం బుడ్డివలస గ్రామపం చాయతీ పరిధిలోని బుడ్డివలస, బుడ్డివలస అగ్రహారం గ్రామాల్లో గురువారం 'మీ భూమిమీ హక్కు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా 491 మంది రైతులకు వారి భూములకు సంబంధించిన పట్టా పాస్‌బు క్కులను పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్ర మాన్ని మండల రెవెన్యూ తహసీల్దార్ ఆనం దరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ పి. సూర్యనారా యణ పాల్గొని రైతులకు పట్టాలు అందజేశారు.

ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ డి. శ్యామ ల, వీఆర్వో స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు

# పంపు స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు నష్టపరిహారం,



- ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ జాయింట్ కలెక్టర్ హామీ
- 5 సెంట్ల భూమిలో ఇల్లు, మెగా కంపెనీ ద్వారా ఉద్యోగ అవకాశాలు

**పెన్ పవర్,గూడెం కొత్త వీధి, జనవరి 8:**జిల్లా జాయింట్ కలెక్టర్ పీవో శ్రీ పూజ గురువారం సీలేరు పరిధిలోని దుప్పులవాడ, శాండికోరి, బుసికొండ, పార్వతి నగర్ గ్రామాలలో ప్రత్యేకంగా పర్యటించారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిశీలిస్తూ, ఆర్అండర్ ప్యాకేజీ ప్రకారం నష్టపరిహారం, భవన నిర్మాణం మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. నష్టపరిహారం విధానం జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు,ప్రాజెక్టు నిర్మాణం వలన భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేటు నిర్ణయించి నష్టపరిహారాన్ని ఖాతాల్లో జమ చేస్తాం. ఇల్లు కోల్పోయిన వారికి ఐదు సెంట్ల భూమిలో ఇల్లు నిర్మించి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయబడుతుంది. ఒక్క కుటుంబానికి ఒక ఇంటి నష్టపరిహారం మాత్రమే అందజేయబడుతుందని పేర్కొన్నారు.ప్రాజెక్ట్ వల్ల రైతులు మరియు నిర్వాసితులకు మెగా కంపెనీ, ఏపీ జెన్కో ప్లాంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. యువతకు ఎలక్ట్రీషన్, మెకానికల్ వంటి విభాగాల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వబడి, స్కిల్డ్, సెమి స్కిల్డ్ ఉద్యోగాలను అందజేస్తామని వివరించారు.

విద్యుత్, మంచినీరు సౌకర్యాలు

గ్రామస్తుల అభ్యర్థన మేరకు, ఏపీ జెన్కో సి.ఎస్.ఆర్. ఫండ్స్ మరియు ఐటీడీఏ నిధుల ద్వారా బోర్ వెల్స్, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హెచ్ అన్నాజీ రావు, ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ రాజారావు, సివిల్ ఎస్ఈ హనుమ, ఈఈ బాలకృష్ణ,ఏడిఈ అప్పలనాయుడు, ఎఇఈ సిహెచ్ సురేష్, మెగా కంపెనీ ఇన్చార్జి రవిబాబు, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, స్థానిక సర్పంచ్‌లు పాంగి దుర్గో, కేలేబు కుమారి కూటమి నాయకులు, గిరిజన సంఘ నాయకులు, నిర్వాసితుల సమన్వయకర్త బి.యమ్.రావు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ శ్రీ పూజ మాట్లాడుతూ, "ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రాజెక్టు వల్ల అర్హులైన నిర్వాసితులకే నష్టపరిహారం, భవనాలు, ఉపాధి అవకాశాలు అందజేస్తాం" అని స్పష్టం చేశారు.

# ఇండియా కూటమి పై బీజేపీ కక్ష సాధింపు : ప్రియాంక దండి



**విశాఖ పెన్ పవర్ జనవరి 8:**దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన ఆయా రాష్ట్రాలలో ఇండియా కూటమి నాయకులు మరియు మాకు సహకరించే వ్యక్తుల మీద, సంస్థల మీద సిబిఐ, ఈ డిలతో దాడులు చేయించి భయపెట్టే ప్రయత్నం బీజేపీ చేస్తుందని విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి విమర్శించారు. మరి కొద్ది నెలల్లో దేశంలో పెద్ద రాష్ట్రలైన పశ్చిమ బెంగాల్, తమిళనాడులో ఎన్నికలు జరుతున్నాయని, ఇండియా కూటమిలో ఉన్న తృణముల్ కాంగ్రెస్ కి ఎన్నికల వ్యూహ కర్తగా పని చేస్తున్న ఐ - ప్యాక్ కో ఫౌండర్ ప్రతీక జైన్ కార్యాలయంలో ఈ డి సోదల వెనుక బీజేపీ హస్తం ఉందని, అలాగే తమిళనాడు విజయ్ పార్టీ వి టి కే సభలో తొక్కిశాలటలో 21 మంది చనిపోతే వెంటనే బీజేపీ పార్లమెంట్ సభ్యుల బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ అధికారుల వైఫల్యం వల్లే ఇలా జరిగింది అని బహిరంగంగా ప్రకటించి విజయ్ కి అండగా నిలబడినట్టు నటించారు,ఆ ఘటన తరువాత టి వి కే బీజేపీతో పొత్తు పెట్టుకుంటుందని ఆశించారు, టి వి కే అధ్యక్షుడు మనసు మార్చుకోకపోవడంతో ఇప్పుడు సిబిఐ నోటీసు జారీ చేసారు, సిబిఐ, ఈ డి, ఎన్నికల సంఘం వంటి కేంద్ర సంస్థలను పావుగా వాడుకొని బీజేపీ ప్రతిపక్షాళను లొంగదీసుకొనే ప్రయత్నం చేస్తోందని, ఇంక బీజేపీకి నూకలు చెల్లిపోయాయని ప్రియాంక విమర్శించారు.

# నిప్పు అడవికి ముప్పు గిరిజనులకు అవగాహన కార్యక్రమం



సీలేరు అటవీ రేంజ్ అధికారులు కరపత్రాలతో అవగాహన కల్పించారు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం సీలేరు అటవీ రేంజ్ పరిధిలో అడవులను కాపాడడానికి అటవీశాఖ అధికారులు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రేంజ్ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, డిప్యూటీ రేంజ్ అధికారి సతీష్ పాల్గొని, గ్రామాల వారీగా కరపత్రాలతో గిరిజనులకు అడవికి నిప్పు పెట్టడం వల్ల వచ్చే ప్రమాదాలపై వివరించారు.సీలేరు, దారకొండ, తోకరాయి, కొండజర్త సెక్షన్లలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలను ఉదాహరించుకుని, గ్రామవాసులను జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అడవికి నిప్పు పెడితే త్వరగా ఆర్పే ప్రయత్నం చేయాలన్నది మరియు స్థానిక అటవీ అధికారులకు సమాచారం అందించాలన్నది ముఖ్యమైన సూచనలుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అడవులు, ప్రకృతి వనరులు మరియు స్థానిక గిరిజన జీవనాధారాన్ని కాపాడటానికి అవగాహన పెంపొందించడం లక్ష్యం. గ్రామస్తులు ఇప్పటికే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఈ ప్రయత్నం మరింత సమర్థవంతంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థినుల భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని సూచించిన ఎమ్మెల్యే గంటా



**భిమిలి, పెన్ పవర్, జనవరి 8 :**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువా రం ఆనందపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదుల పరిస్థితి, విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యత ను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థినుల ను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్‌కు స్పష్ట మైన లక్ష్యాలు నిర్ధేశించుకుని, వాటి సాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. తమ పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు.కేజీబీవీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్క రించేందుకు కృషి చేస్తానని గంటా హామీ ఇచ్చా రు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగమ ణి, ఎస్ఎంసీ చైర్మన్ కోరుకొండ శివాజీ, కూటమి నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బీఆర్‌బీ నాయుడు, గంగ్రెడ్డి సోమినాయుడు, లొడగల వెంకట్రావు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి కుటుంబ సమేతంగా తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 8:**అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి కుటుంబసహితంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, వైకుంఠ ఏకాదశి పర్వదినాల చివరి రోజున భర్త చెట్టి వినయ్ తో పాటు వికాస్ యొక్క, కిరణ్ యొక్క దంపతులతో కలిసి ప్రత్యేక శ్రీవారి దర్శనం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి మరియు సమృద్ధి కలగాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.

# ఉత్తరాంధ్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన సిరమ్మ




**భిమిలి, పెన్ పవర్, జనవరి 07 :**విజయనగరం నగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా నిర్వహించిన ఉత్తరాంధ్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ బుధవారం ఉత్సాహభ రితంగా ముగిసింది. డాక్టర్ చిట్టివైష్ణవ ట్రస్ట్ ఆధ్వర్యంలో, డాక్టర్ చిట్టి రమణరావు ప్రోత్సా హంతో, మాజీ క్రీడాకారుడు బుర్లి రామారావు స్మారకంగా ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు.

ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ హాజరై క్రీడాకారు లను ఉత్సాహపరిచారు. బూర్లి రవీంద్ర ఆహ్వా నం మేరకు ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడల ప్రాధాన్యతను వివరించారు.

క్రీడలతో శారీరక మానసిక ఆరో గ్యం ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. ఫుట్‌బాల్ వంటి ఆటలు క్రమశిక్షణ, జట్టు భావనను పెం పొందిస్తాయని, అంతర్జాతీయ స్థాయిలో ఈ క్రీడకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి మరిం త మంది ప్రతిభావంతులైన ఫుట్‌బాల్ క్రీడాకారు లు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకా రం అందించాలని పిలుపునిచ్చారు.

విజేతల వివరాలు

ముగింపు కార్యక్రమంలో ఫైనల్ మ్యాచ్ విజేత గా ఎస్.కె.ఎం.ఎల్ జట్టు నిలవగా, శబరి జట్టు రన్నర్‌అప్‌గా నిలిచింది. విజేతలు, రన్నర్‌అప్‌ల కు సిరమ్మ బహుమతులు అందజేసి అభినం దించారు. క్రీడాకారులు ప్రదర్శించిన నైపుణ్యం, పోరాట స్ఫూర్తిని ఆమె ప్రత్యేకంగా ప్రశంసిం చారు.

ఈ కార్యక్రమంలో డీఎఫ్ఏ అధ్యక్షుడు డి.వి. రజినీ కుమార్, జి. సన్యాసయ్య, బూర్లి రవీంద్ర, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సంఘ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నా యకులు, అలాగే పెద్ద సంఖ్యలో ఫుట్‌బాల్ క్రీడా కారులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# చేతివృత్తుల సంరక్షణే లక్ష్యం:



* అఖిల భారత క్రాఫ్ట్స్ మేళా ప్రారంభం
* మధురవాడ శిల్పారామంలో ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**భిమిలి ,పెన్ పవర్ ,జనవరి 8:** చేతివృత్తుల వారిని ప్రోత్సహిస్తూ, సంప్రదాయ కళలకు జీవం పోసే ఉద్దేశంతో అఖిల భారత క్రాఫ్ట్స్ మేళాను ఏర్పాటు చేసినట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ శిల్పారామంలో నిర్వహిస్తున్న ఈ క్రాఫ్ట్స్ మేళాను ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.

మేళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సుమారు 100 స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శిస్తు న్న ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నా రు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులతో కలిసి బృందచిత్రం దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, అఖిల భారత క్రాఫ్ట్స్ మేళా 15 రోజుల పాటు కొనసా గుతుందని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి స్థాయి సహకారం లభిస్తున్నట్లు తెలిపారు. స్టాళ్లు ఏర్పాటు చేసుకునే కళాకా రులకు ఉచితంగా మౌలిక వసతులతో పాటు వసతి సదుపాయం కల్పించినట్లు వెల్లడించారు.

సంప్రదాయ కళలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఆయన, కళాకా రులను గౌరవించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. మేళాలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్రాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నా యని ప్రజలు కొనుగోలు ద్వారా కళాకారులకు మద్దతు ఇవ్వాలని కోరారు. తాను కూడా చేనేత దుస్తులు కొనుగోలు చేశానని, వాటి నాణ్యత ఎంతో మెరుగ్గా ఉందని తెలిపారు. శిల్పారామం విశాఖపట్నానికి ప్రత్యేక ఆకర్షణగా మారాలని పేర్కొన్న ఎమ్మెల్యే, ముఖ్యంగా మధురవాడ ప్రాంతంలో దీని ప్రాధాన్యత మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శిల్పారామం అభివృద్ధి పై టూరిజం మంత్రి, సంబంధిత అధికారులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు చెప్పారు. రోజువారీ క్యాలెండర్ ప్రకారం సాంస్కృతిక, కళా కార్యక్రమాలు నిర్వహిస్తే శిల్పారామం మరింత ఆకర్షణీయంగా మారుతుందని సూచించినట్లు తెలిపారు. అఖిల భారత క్రాఫ్ట్స్ మేళాను ప్రజలంతా ఆదరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమానికి తనవైపు నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శిల్పారామం సొసైటీ ఛైర్పర్సన్ చెరెడ్డి మంజుల రెడ్డి, సీఈవో స్వామి నాయుడు, ఏవో రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన

* ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా వైస్ చైర్మన్ ఎస్ గంగారాజు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 08.** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కే ధర్మరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని అల్లూరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ సిఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రక్తదాన శిబిరంలో అనేక మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. రానున్న రోజుల్లో ప్రతీ మండలంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామని, అన్ని శాఖల అధికారులు పాల్గొని వాటిని విజయవంతం చేయాలన్నారు. రక్తదానం చేసిన దాతలకు రెడ్ క్రాస్ సొసైటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం ఎంపీడీవో ధర్మరావు మాట్లాడుతూ.. మండలంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, వివిధ శాఖల ఉద్యోగులు, మండలంలో ఉన్న వ్యాపారస్తులు, పాత్రికేయులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది హాజరు కాగా, 54 యూనిట్లు బ్లెడ్ డొనేట్ అయినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భాస్కర్ అప్పారావు, విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి, వైద్యులు వివేక్, రాఘవేంద్ర, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి పి సూర్యరావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు ప్రసాద్, లోహిదాస్, సుబ్రహ్మణ్యం,సంజీవ్, మణి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు క్రీడలు సంక్రాంతి సంబరాలు

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి :-



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 8 :-** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగవల్లిలా పోటీ నిర్వహించడం జరుగుతుంది ఆసక్తి ఉన్న మహిళలు మరియు పురుషులు కూడా ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన వచ్చు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు శుక్రవారం నుండి కళాశాల ఆవరణలో జరుగుతుంది. ముగ్గుల పోటీలలో కళాశాల విద్యార్థులు మరియు చింతపల్లి పరిసర ప్రాంత వాసులుఎవరైనాపాల్గొనవచ్చును. ఆటల పోటీల నిర్వహణ పురుషులకు వాలీబాల్ పోటీలు మరియు 100 మీటర్లు 2 వందల మీటర్ల పరుగు పంద్యాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలు కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతాయి. వాలీబాల్ ప్రథమ స్థానం పొందిన వారికి వెయ్యి రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన వారికి 500 రూపాయలు, తృతీయ స్థానం పొందిన వారికి 300 రూపాయలను ప్రోత్సాహక బహుమతులను అందించబడుతుంది . ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన వచ్చును. ఈ పోటీలకుకళాశాల ఫిజికల్ డైరెక్టర్ కే శివరాం కుమార్ పర్యవేక్షణలో జరుగును

## ఎంయస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ముగడ రాజారావు పదవి ప్రమాణం






**విశాఖ తూర్పు,పెన్ పవర్,జనవరి 8:** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్. అమరావతి ఎంఎస్ఎంఇ కార్యాలయం లో ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖపట్నం. ముగడ రాజారావు.తో ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ సీఈవో విశ్వ మనోహర్ తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

## రోజా వ్యాఖ్యలకు ఘాటైన కౌంటర్: ప్రజల సొమ్ముతో




**విలాసాలు సిగ్గుచేటు జనసేన వీరమహిళలు**

**విశాఖ దక్షిణం పెన్ పవర్, జనవరి 8:** వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా చేసిన వ్యాఖ్య లను జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం 5 గంటలకు విశాఖలోని జనసేన పార్టీ నగర కార్యాలయంలో వీరమహిళల ఆధ్వర్యంలో మీడియా సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి పసు పులేటి ఉషాకిరణ్ మాట్లాడుతూ, “వీరమహిళ లను ఉద్దేశించి రోజా నోటికి వచ్చినట్లు మాట్లాడ డం ఆమె స్థాయికి తగ్గ ప్రవర్తన కాదు. మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునే ది లేదని” హెచ్చరించారు. పర్యాటక శాఖ మంత్రి గా ఉన్న సమయంలో ‘ఆడుదాం ఆంధ్ర’ పేరుతో రూ.125 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, ఆ కాలంలోనే విలాసవంతమైన కార్లు కొనుగోలు చేశారని ఆరోపించారు. అలాగే ఋషికొండలో నిర్మించిన భవనంలో ప్రజాధనాన్ని దుర్వినియో గం చేశారని పేర్కొన్నారు. ఋషికొండ భవన నిర్మాణంలో ప్రధాన ద్వారానికి రూ.31.84 లక్షలు, బాత్రూంలో వాల్ మౌంటెడ్ కమోడ్‌కు రూ.11.46 లక్షలు, షవర్‌కు రూ.44 వేల రూపాయలు, వాష్ బేసిన్‌కు రూ.2.61 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలంకరణ పేరుతో 8 ఆర్సీసీ కాలమ్స్‌కు రూ.72 లక్షలు ఖర్చు చేయగా, మొత్తం భవనానికి సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసినట్లు విమర్శించారు. “ఈ డబ్బుతో ఎన్నో గ్రామాలకు తాగునీరు అందిం చవచ్చు. కానీ ఒక కుటుంబం నివసించేందుకు విలాసవంతమైన భవనం నిర్మించడం ప్రజాస్వా మ్యానికి అవమానం” అని ఉషాకిరణ్ అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృ త్వంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్ల అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ప్రజల కోసం ఖర్చు చేయడం ఇదేనని స్పష్టం చేశారు.

పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి అంగప్రశాం తి మాట్లాడుతూ,“జనసేన పార్టీని విమర్శించే నైతిక హక్కు రోజాకు లేదు. ఆమె ప్రవర్తన చూసి నగరి ప్రజలే గుణపాఠం చెప్పారు. ఇక రాష్ట్ర ప్రజలు కూడా తగిన తీర్పు ఇవ్వబోతున్నారు” అన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి చౌదరి మాట్లాడుతూ, “ఒక ఫ్యాన్‌కు రూ.2.5 లక్షలు, బాత్రూంలో కమోడ్‌కు రూ.10 లక్షలు ఖర్చు చేయడం ప్రజల సొమ్మును దోపిడీ చేయడమే. ఇంత విలాసానికి సిగ్గు లేదా?” అని ప్రశ్నించారు. ఋషికొండ భవనాన్ని ఎప్పుడో హోటల్ అన్నారు, ఎప్పుడో సీఎం కార్యాలయం అన్నారు, మరొకసారి గవర్నర్ భవనమన్నారు. ఐదేళ్లలో ఆ భవనం ఏంటో కూడా స్పష్టత ఇవ్వలేకపోయారని విమర్శించారు. రూ.14 కోట్ల ఆదాయం వచ్చే హరిత రిసార్ట్‌ను కూల్చి మొదట రూ.125 కోట్లు అన్న ఖర్చును చివరకు రూ.500 కోట్లకు పెం చారని ఆరోపించారు. వైసీపీ నేతలు గూగుల్, భోగాపురం ఎయిర్‌పోర్ట్ విషయంలో మాట మారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. “మరోసారి జనసేన, పవన్ కళ్యాణ్ లేదా వీరమహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు” అని హెచ్చరించారు.

ఈ మీడియా సమావేశంలో జనసేన వీరమ హిళలు, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్లు శారని దేవి, కిరణ్ ప్రసాద్, మార్కెటింగ్ డైరెక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీ విద్యార్థులకు నైతిక, పర్యావరణ' పరీక్షలు

* ఈ నెల 21,23 తేది లో
* ప్రిన్సిపాల్ కె. గోవిందరావు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 8:-** చింతపల్లి జూనియర్ కళాశాలలప్రథమ సంవత్సరంచదువు తున్నవిద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 21, 23 తేదీలలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడం, అదేవిధంగా పర్యావరణంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ పరీక్షలను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జనవరి 21వ తేదీన ‘మానవతా నైతిక విలువలు’, అలాగే జనవరి 23వ తేదీన ‘పర్యావరణ విద్య’ అంశాలపై పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఈ పరీక్షలు విద్యార్థుల విద్యా ఫలితాల్లో కీలక పాత్ర పోషిస్తాయని, వీటికి హాజరు కాని పక్షంలో ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం విద్యార్థులు కోర్సు ఉత్తీర్ణత అనర్హులుపరిగణించబడరని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలకు తప్పనిసరిగా హాజరు కావాలని, ఏ ఒక్క విద్యార్థి కూడా గైర్హాజరు కాకుండా బాధ్యతగా పరీక్షలు రాయాలని ప్రిన్సిపాల్ గోవిందరావు తెలిపారు

## జబడ నూతన తారు రోడ్డును పరిశీలించిన సర్పంచ్

* నాణ్యత ప్రమాణాలు పాటించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేయాలి.
* లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 08.** మండలంలో గల లక్ష్మీపురం పంచాయితీ, జబడ గ్రామంలో పీఎం జన్ మన్ పథకం ద్వారా నిర్మిస్తున్న తారు రోడ్డును లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుండి పోరాట ఫలితమే నేడు బుంగపుట్టు పియర్ రోడ్డు నుండి జబడ వరకు 950 మీటర్లు ఒక కోటి 9 లక్షలతో తారు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుందన్నారు. కొత్త తారు రోడ్డు సౌకర్యం కలగడంతో గ్రామ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజల తరుపున్న ప్రభుత్వాలకు, అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మురళీకృష్ణ, గోపి కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.సాయి, రమేష్ ,వార్డు సభ్యులు ఎస్.సోదా, పిసా సభ్యులు టి.గణపతి, రాము, ధనుర్జయ్ టి.గోపాల్ అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 8 :** పేదలు, మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక పెన్నిధిగా మారిందని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. వైద్య అవసరాల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం నిస్వార్థంగా సహాయం అందిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 90వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను ప్రభుత్వ విప్ గణబాబు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య పరంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో పార్టీలకు అతీతంగా కేవలం అర్హతను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని సీఎం సహాయ నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, ముఖ్యంగా వైద్య ఖర్చుల భారం కారణంగా ఎవ్వరూ చికిత్సకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యమని గణబాబు అన్నారు.

ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఎలమంచిలి కృష్ణమోహన్‌కు రూ. 62వేల 266లు, మొండి రూపాకు రూ. లక్ష, 6వేల872లు మొత్తం రెండు చెక్కులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు లబ్ధిదారులకు అందజేశారు. సహాయం అందుకున్న లబ్ధిదారులు సీఎంకి, ఎమ్మెల్యే గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డు ప్రెసిడెంట్ సరగడం అరుణ్ కుమార్, ఎలమంచిలి ప్రసాద్‌తో పాటు వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నారాయణ సేవలో ఏడువాక శ్రీమహాలక్ష్మి



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జనవరి8:** జీవీఎంసీ 13 వ వార్డు ఎర్ని దుర్గానగర్ రామాలయంలో ప్రతి లక్ష్మీవారం నారాయణ సేవా కార్యక్రమంలో భాగంగా పేదలకు,భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఆలయ కమిటీ చేపడుతన్నారు. దానిలో భాగంగా ఐదు వారాలు నారాయణ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు సతీమణి ఏడువాక శ్రీ మహాలక్ష్మి ,లక్ష్మీవారం రామాలయం వద్ద నారాయణ సేవను నిర్వహించారు. సుమారు 150మంది నారాయణ సేవ కార్యక్రమంలో భక్తులు పేదలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి లీగల్ సెల్‌లో కొత్తపేట నియోజకవర్గానికి పెద్దపీట

* కీలక పదవుల్లో రావులపాలెం నియోజకవర్గ నేతలు

**రావులపాలెం పెన్ పవర్ జనవరి 8:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ విభాగంలో కొత్తపేట నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారు. ఈ మేరకు లీగల్ సెల్‌లో కీలక పదవులకు కొత్తపేట నియోజకవర్గానికి చెందిన నాయకులను నియమించినట్లు కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జనరల్ సెక్రటరీగా వెలిచేరు గ్రామానికి చెందిన, ప్రస్తుతం రావులపాలెం నివాసి అయిన పూర్వపు ఏపీపీ పెద్దింటి వేణుగోపాల్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీలుగా రావులపాలెం మండలం కొమరాజు లంక గ్రామానికి చెందిన కర్రీ గోవింద కృష్ణారెడ్డి, నార్కెడ్ మిల్లి గ్రామానికి చెందిన పాల శివ కళ్యాణిలను నియమించారు. ఇక రావులపాలెం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడిగా వేదిరేశ్వరం గ్రామానికి చెందిన బొక్క కరుణాకర్ను నియమించినట్లు వెల్లడించారు.

ఈ నియామకాలు పార్టీని న్యాయపరంగా మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అలాగే కొత్తపేట నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలకు మరింత ఊపునిస్తాయని జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. నియమితులైన నాయకులకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.



## కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 8:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామాలలో, ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట, జల్లికట్టు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఎస్సై డి. రామ్ కూమార్ గురువారం ఒక ప్రకటనలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ఒక ప్రతీక అన్నారు. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగ జరుపుకోవాలన్నారు. ప్రధానంగా యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా కోడి పందేలు నిర్వహించినా, పందేల నిర్వహణకు స్థలాలు ఇచ్చి ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయ న చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెదురుకుప్పం ఎస్సై నంబర్ 9440904832 కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని వివరించారు.

## ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జి ఆర్ కె



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 8;** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు గురువారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయాలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొయ్యలగూడెం మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే బాలరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కూటమి నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్రేయపురం సంక్రాంతి సంబరాలు డ్రాగన్ పడవల పోటీల ఏర్పాట్ల పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం ।పెన్ పవర్ జనవరి 8:** ఆత్రేయపురం మండలంలో జనవరి 11, 12, 13 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు డ్రాగన్ పడవల పోటీలు కార్యక్రమాల ఏర్పాట్లను కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ పర్యటనలో ఆర్డీవో పి. శ్రీకర్, ఆకుల రామకృష్ణ, టూరిజం శాఖ అధికారులు పాల్గొన్నారు. ముందుగా లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేయనున్న ఫుడ్ ఫెస్టివల్ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం డ్రాగన్ పడవల పోటీలు నిర్వహించనున్న ప్రాంతాన్ని పరిశీలించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రేక్షకుల ఏర్పాట్లపై చర్చించారు.

అలాగే ప్రముఖ గాయకులతో నిర్వహించనున్న మ్యూజికల్ ప్రోగ్రామ్ కోసం ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాల గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సంక్రాంతి సంబరాలు జిల్లాకు గౌరవాన్ని తీసుకొచ్చే విధంగా, సంప్రదాయంసంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు మరింత ఆకర్షణీయంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభలు నిలుపు స్థలంలో గ్రావెల్ ఏర్పాటు

**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 8** కోనసీమ లో సంక్రాంతి పండుగ నేపథ్యంలో జరిగే ప్రభల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.

మండలపరిధి వాకలగరువు తొండవరం ప్రభల తీర్థం ప్రదేశంలో ప్రభలు నిలుపు స్థలము వెనక భాగంలో గొయ్యి ఏర్పడింది. దీనివలన ప్రభలను నిలిపేందుకు అవకాశం లేకపోవడంతో ఆ గొయ్యి లో గ్రావెల్ తో నింపాల్సి ఉంది. మాచవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి మైపాల తాతాజీ ప్రభల నిలుపు స్థలంలో గ్రావెల్ తో నింపేందుకు సహకారం అందించారని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దాతల సహకారం అవసరమని ప్రభల పండు నిర్వహకులు తెలిపారు. ప్రభలు వచ్చే గ్రామాల ప్రజలు తాతాజీ ని కొనియాడారు.



## నేటి సమాజంలో మార్పులకనుగుణంగా ఉపాధి హామీ చట్టాన్ని సవరించాం



రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 8:** దేశవ్యాప్తంగా గ్రామీణ లకు ఉపాధి కోసం 2005 వ సంవత్సరం లో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం సవరించి ప్రధాని మోడీ

వికసిత్ భారత్ వి జి రామ్ జి చట్టం తీసుకురావడం జరిగిందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. వర్తమాన సమాజంలో వస్తున్న మార్పులను సమీక్షించి వాటికి అనుగుణంగా చట్టాలలో మార్పులు చేర్పులు తీసుకురావాలన్నారు. స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ,

వికసిత్ భారత 2047 లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు చేరినప్పుడే ఆశించిన ఫలితం నెరవేరినట్టున్నారు. ఉపాధి హామీ పథకం సరిగ్గా జరగలేదని మరింత మెరుగైన ఫలితాలు కోసం చట్టాన్ని సవరించామన్నారు . గ్రామ సభలను క్షేత్ర స్థాయిలో నిర్వహించాలని పీఎం గతి శక్తితో అనుసంధించామన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు అందేటట్టు చూడటం.

15 రోజుల్లో ఉపాధి కూలీలకు చెల్లింపు జరగని పక్షంలో పెనాలిటీ తో సహా చెల్లించాలని, కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీ పరివేక్షిస్తుందన్నారు. నీటికి సంబంధించిన పనులు, జల భద్రత కల్పించడం

మాలికా సదుపాయాలు , అంగన్వాడీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

యువకులకు నైపుణ్యం అందించడం.

డిజాస్టర్ మేనేజ్మెంట్ పై దృష్టిపెట్టి వనరులు వినియోగం చేసుకోవాల్సిందన్నారు.

చట్టం కింద వచ్చే వనరులు వాటికి వినియోగించుకోవాలని రాష్ట్రానికి 40 శాతం బాగాసౌమ్యం కల్పించామన్నారు.

గ్రామాల్లో ఉన్నవారికి సేవలందించడానికి మరింత పటిష్టంగా కేంద్ర ప్రభుత్వం సవరణ తీసుకువచ్చిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు 125 రోజులు ఉపాధి హామీలు అందించాలరని ఆమె ప్రశ్నించారు. ప్రతిపక్షాలు పరిపాలనలో 100 రోజుల పనిదినాలు కల్పించాలేదన్నారు. గ్రామ మౌలిక వసతులు కల్పించడంలో ప్రతిపక్షాలు నిర్లక్షం చేశాయని సంపూర్ణంగా గ్రామాలు అభివృద్ధి చేసుకోలేకపోయారన్నారు. వికసిత్ భారత సాధించడానికి వికసిత్ గ్రామ అభివృద్ధి తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు. పిక్కి నాగేంద్ర , స్టేట్ సెక్రటరీ బొమ్మల దత్తు, పరిమిరాధ ,రేలంగి శ్రీదేవి నర్సుపల్లి హారిక ,కురగంటి సతీష్ ,యానాపు యేసు వీర వీరాంజనేయులు మద్దిపాటి రజిని శెట్టిపల్లి శివ నాగరాజు, తగరం సురేష్ బండి సత్యనారాయణ మోదీ సత్తిబాబు ,మోహిని ,శ్రీవిద్య వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో

* 37వ జాతీయ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం
* 350 మంది విద్యార్థులతో విజయవంతంగా నిర్వహణ



**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, జనవరి 8:** కాకినాడలోని ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం 37వ జాతీయ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాన్ని గౌరవ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 350 మంది విద్యార్థులు హాజరై రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని,ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎం. హరినాథ్ రెడ్డి, ఎన్.సబితా, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. గౌరీశంకర్, డి. కాశీ విశ్వేశ్వర రావు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా సెల్‌కు చెందిన డాక్టర్ పద్మావతి ప్రమాద బాధితులకు అందించాల్సిన ప్రథమ చికిత్స విధానాలు, గుడ్ సమారిటన్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మెడివోకవర్ హాస్పిటల్ ఎమర్జెన్సీ మెడిసిన్ హెచ్ఓడి డాక్టర్ జయప్రకాష్ ప్రమాద సమయంలో ట్రామా కేర్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం,వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాల నివారణ మార్గాలపై ఉపన్యాసాలు నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ట్రాఫిక్ ప్రవర్తన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

## గ్రామాలు, వార్డులలో సమస్యల పై పోలీస్ ల దృష్టికి తీసుకురావాలి

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 8** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేర నివారణాత్మక పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "గ్రామ, వార్డుల సందర్శన

రానున్న సంక్రాంతి పండగ నేపథ్యంలో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యలు

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సందర్శనలు చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను, అక్కడి పరిస్థితులను తెలుసుకన్నారు . నేరాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు , నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.



రానున్న సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్నటు వంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా అంతటా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కోడిపందాలకు ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేయడం, కోడి కత్తుల తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఆటోలలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా కాన్వాసింగ్ చేయడం నిర్వహిస్తున్నామన్నారు.

## జూదాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

* జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జగ్గంపేట మండల గ్రామాల్లో జూదాలకు పాల్పడితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు హెచ్చరించారు. జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ శివారున పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో గురువారం ఎస్ఐ రఘునాధరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.11,100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎక్కడైనా కోడిపందాలు, గుండాట, పేకాట ఆడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సంక్రాంతి పండుగ కుటుంబీకులతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. గతంలో జూదక్రీడలకు పాల్పడిన ప్రాంతాలపై గస్తీ పెట్టామన్నారు. డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచుతామని ఎస్ఐ రఘునాధరావు పేర్కొన్నారు.



## గీతాంజలి స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

* సంప్రదాయ వేషధారణల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణ



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 08 :** చేబ్రోలు గ్రామంలోని గీతాంజలి స్కూల్లో సంక్రాంతి సంబరాలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.

పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా చిన్నారులు సంప్రదాయ వేషధారణల్లో మెరిసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో ఆటలు, పాటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల ప్రదర్శనలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.

పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భోగి మంటలను ఎమ్మెల్యే ధర్మరాజు వెలిగించి, చిన్నారులకు భోగి పండ్లు పోసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో సంప్రదాయ సంస్కృతి పట్ల అవగాహన పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు, నారాయణపురం సర్పంచులు రాంధే లక్ష్మీసునీత, దిడ్ల అలకనంద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయాల పనితీరుపై జిఎస్డబ్ల్యూఎస్ అధికారి ముత్తయ్య తనిఖీలు

ప్రభుత్వ కార్యక్రమాలు పారదర్శకంగా అమలు చేయాలి



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 08 :** ఉంగుటూరు మండలంలోని గ్రామ/వార్డు సచివాలయాల పనితీరుపై జిఎస్డబ్ల్యూఎస్ అధికారి టి. ముత్తయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నాచుగుంట, బాదంపూడి, బొమ్మిడి, ఉప్పాకపాడు గ్రామ సచివాలయాలను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి ప్రస్తుతం కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే, సిటిజెన్ ఈ–కేవైసీ, సిబ్బంది హాజరు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని కార్యక్రమాలు సమయానికి, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సచివాలయ సిబ్బంది మరింత పారదర్శకంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ పున నిర్మాణానికి నిధులు మంజూరు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 8:**ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ శిధిలావస్థకు చేరుకుని ఏళ్ళు గడిచాయి ఎట్టకేలకు పాత భవనము స్థానే నూతన భవన నిర్మాణమనకు నిధులు మంజూరు అయ్యినట్లు సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు తెలిపారు. భవన పునిర్మాణ పనులకు ఎస్సీ కార్పొరేషన్ నుండి రూ. 40 లక్షలు నిధులు మంజూరు చేయించిన శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## రాజపూడి సొసైటీలో రైతులకు యూరియా పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** జగ్గంపేట మండలం రాజపూడి సొసైటీ కార్యాలయంలో రైతులకు గురువారం యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు యూరియా పంపిణీ చేశారు. ముందుగా రాజపూడి సొసైటీకి చేరుకున్న జ్యోతుల నవీన్ కు సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లెబ్బు), సొసైటీ సీఈవో పి.అప్పారావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వారి అవసరాలను తీర్చేందుకు ముందుగానే గ్రహించి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో రైతు ధాన్యం అమ్మితే డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటే ఈ కూటమి ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో అమౌంట్ జమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు, పిల్లా చంటిబాబు, సర్పంచి బూసాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి.

- సమన్వయ కమిటీ సమావేశంలో ముదునూరి మురళీకృష్ణంరాజు




**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జనవరి 8:**రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. గురువారం పాలకొల్లు నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల హరిగోపాల్ (గోపి)అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే కాకుండా, వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజవర్గం సీనియర్ నాయకులు గున్నం నాగబాబు, చెల్లం ఆనంద్ ప్రకాష్,చేగొండి సూర్య ప్రకాష్ ,పార్లమెంట్ సెక్రెటరీ ఎడ్ల తాతాజీ, జెడ్పీటీసీ గోవిందరాజులు నాయుడు, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ,పార్టీ సీనియర్ నాయకులు దత్తాత్రేయ,ఎంపీపీ ఇనుకొండ రవికుమార్,ఎంపీపీ సుమంగళి ,మండల అధ్యక్షులు కోరాడ శ్రీను,ఉత్చుల స్టాలిన్, యేసురాజు ,కొత్రపాటి వీరస్వామి,పార్టీ జనరల్ సెక్రెటరీ కండవల్లి వాసు,పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 మందికి రూ.38 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టీడీపీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందన్నారు. పేదవారికి ఆరోగ్యశ్రీ వర్తించని కొన్ని రకాల అనారోగ్యాలకు, ఆపరేషన్లకు జగ్గంపేట నియోజకవర్గంలోని 4 మండలాలకు సంబంధించి 50 మందికి రూ. 38,58,671 లక్షల సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్ధం

- ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ సమావేశంలో అంగీకారం
- రాష్ట్ర సాంస్కృతిక శాఖామంత్రి దుర్గేష్ వెల్లడి
- ధృవీకరించిన సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ తేజస్విని




**అంబాజీపేట,పెన్ పవర్, జనవరి 8:**ప్రభల తీర్ధ మహోత్సవాన్ని ప్రభుత్వ పండుగా గుర్తింపు రావడంతో కోనసీమ ప్రజలు మనస్సు లో ఆనందోత్సవం నెలకొంది.

సంక్రాంతి మరునాడు కనుమ రోజున జరిగే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని రాష్ట్ర సాంస్కృతిక శాఖ,టూరిజం శాఖామంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ విషయాన్ని

రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ పొడపాటి తేజస్విని ధృవీకరించారు. ఈ మేరకు గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ సమావేశం లో జగ్గన్న తోట ప్రభాల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలనే అంశాన్ని కందుల దుర్గేష్, పొడపాటి తేజస్విని ప్రస్తావించగా ముఖ్యమంత్రి ఎంతో సానుకూలంగా స్పందించి రాష్ట్ర పండుగగా ప్రకటించారు. కేబినెట్ సమావేశం అనంతరం కందుల దుర్గేష్,పొడపాటి తేజస్వని,రాష్ట్ర సమాచార శాఖామంత్రి కె.పార్ధసారధి లు మాట్లాడుతూ జగన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించారని రెండు,మూడు రోజులలో అధికారికంగా జి.ఓ వస్తుందని చెప్పారు.

పరిపాలనా సౌకర్యాలు, మెరుగైన నిర్వహణ...

జగ్గన్నతోటల ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం వల్ల పరిపాలనా సౌకర్యాలు మెరుగైన నిర్వహణ లభిస్తుందని సాంస్కృతిక కమీషన్ చైర్ పర్సన్ తేజస్విని వివరించారు. దీనిలో భాగంగా పటిష్టమైన బందోబస్తు, శాంతిభద్రతలు,ప్రోటోకాల్ అమలు,లక్షలాదిగా తరలివచ్చే భక్తుల విషయం లో క్లౌడ్ మేనేజ్మెంట్, పార్కింగ్ సౌకర్యాలు,పరిసరాల శుభ్రత,పారిశుద్ధ్యం, భక్తుల దాహార్తి తీరిచేందుకు మంచినీటి సౌకర్యాలు,మెరుగైన ఉత్సవ నిర్వహణ ప్రభుత్వ పరంగా చేపడతారు. ఇదిలావుండగా అత్యంత ముఖ్యమైన ప్రభల తయారీకి అవసరమైన ఆర్థిక పరమైన సాయాన్ని ప్రకటించలేదు.

## ప్రతి కార్యకర్త ప్రజల్లో తిరిగి వారి అవసరాలను గుర్తించండి



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో తిరిగి వారి అవసరాలను గుర్తించి నాకు తెలియజేస్తే వారికి ప్రభుత్వం ద్వారా అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి సహాయనిది, ఇల్లు, రోడ్లు, మౌలిక అవసరాలు గుర్తించి తెలియజేయాలని అన్నారు. 9వ తేదీన జగ్గంపేట మండలం గొల్లలగుంట, కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో పల్లె పండుగ, ప్రజా దర్బార్, పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పదో తేదీ గండేపల్లి మండలం, గోకవరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని 12వ తేదీ జగ్గంపేటలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని సంక్రాంతికి నిర్వహించే అన్ని కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అందరూ సాంప్రదాయ వస్త్రాలతో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈనెల 31వ తేదీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఇర్రిపాక శివకేశవులు ఆలయం వద్ద అంగరంగ వైభవంగా 30 లక్షల రూపాయల ఖర్చుతో శ్రీనివాస కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలన్నింటిలోనూ తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన కల్పించాలి

జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** శక్తియాప్ పై గ్రామాల్లోని మహిళలు, విద్యార్థినులు, బాలికలకు అవగాహన కల్పించాలని మహిళా పోలీసులకు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ సూచించారు. గురువారం జగ్గంపేట సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సీఐ వైఆర్ కె మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ రక్షణ మరియు భద్రత విషయంలో గృహ హింస, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు లేకుండా చూడాలన్నారు. యువతులు లవ్ ట్రాప్ లో పడకుండా అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసాలపై ప్రజలకు వివరించాలన్నారు. డ్రగ్స్ వద్దు బ్రోపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అటవీజంతువుల వేటకు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసిన సమాచారం సేకరించాలని, సభలు, సమావేశాలు, జాతరల కోసం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రఘునాధరావు, యువి శివనాగబాబు, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం నివారణ అందరి భాధ్యత



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 8:**ప్లాస్టిక్ వాడకాన్ని నివారించుటలో ప్రతీ ఒక్కరిలోను చైతన్యం తీసుకు రావాలని పలువురు పేర్కొన్నారు. రోజు రోజుకు ప్లాస్టిక్ వాడకం భాగా పెరిపోవడంతో గ్రామాల్లో నిల్వలు అధికమౌతున్నాయని వీటిని అరికట్టేందుకు అందరిలోనూ చైతన్యం రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. హోటల్లో టీపిన్లు ప్లేట్లలో వేస్తున్న ప్లాస్టిక్ పేపర్ వలన పదార్థాలు వేడికి అనారోగ్యం సమస్యలు తలెత్తుతాయని వీటిని నివారించాలని వైద్యులు సూచించినప్పటికీ ఆధిశగా అడుగులు వేయడంలేదు. సంబందిత అధికారులు ప్లాస్టిక్ వాడకం దారులను చైతన్య పర్చాల్సిన బాధ్యత ఉందని వినియోగిస్తున్నవారికి పెనాల్టీ వేయడం, ప్లాస్టిక్ అమ్మకాలను నిరోధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన భాధ్యత ఉందని ప్రజల ఆరోపిస్తున్నారు.

కోనసీమ లో అధిక విస్తీర్ణం లో అరటి పంట ఉందని హోటల్ యజమానులు అరటి ఆకులో ప్రజలకు టిఫిన్లు అందించింది కు అడుగులు వేయాలని ప్రజలుకోరుతున్నారు. అరటి ఆకులు అందుబాటులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో నిర్వాహకులు ప్లాస్టిక్ పేపర్ వాడుతున్నారని పట్టణాలలో అధికంగా అరటి ఆకులను వినియోగిస్తున్నారని కోనసీమ ప్రజలు వారి పట్టణ ప్రయాణాల్లో పలు హోటల్ సందర్శించిన సందర్భాలలో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

తినుబండారాల నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని

ప్లాస్టిక్ ని నివారించుటలో ముందడుగు వేయాలని

ఇప్పటికైన మన ప్రాంతంలో అరటి ఆకులను వినియోగం లోకి తీసుకురావాలని కోరుకుంటున్నారు.

## ఎంయస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ముగడ రాజారావు పదవి ప్రమాణం

**విశాఖ తూర్పు,పెన్ పవర్,** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్. అమరావతి ఎంఎస్ఎంఇ కార్యాలయం లో ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖపట్నం.ముగడ రాజారావు.తో ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ సీఈవో విశ్వ మనోహర్ తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

## ఎరువుల దుకాణంపై అధికారులు ఆకస్మిక దాడులు

14 వేల రూపాయలు విలువ గల 20 టన్నులు అధికార ఎరువులు సీజ్



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,8:**మండల కేంద్రమైన గండేపల్లి లో గురువారం ఎరువుల దుకాణం పై అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ దాడులు డి ఆర్ సి, ఏ డి ఏ మాల కొండయ్య ఆధ్వర్యంలో సామర్లకోట ఫామ్ వ్యవసాయ అధికారిని జ్యోతి , మరియు స్థానిక వ్యవసాయ అధికారిని జె,లక్ష్మి తదితరులు శ్రీ లక్ష్మీ గణపతి షాపుల్లో రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించడంతోపాటు షాపులో ఉన్న ఎరువుల నిల్వలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో 14 వేల రూపాయలు విలువగల 60 టన్నులు అక్రమ ఎరువులను గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన అక్రమ ఎరువులను విక్రయించకుండా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఎరువులు, పురుగు మందులు అక్రమ నిలవలు చేసిన యెడల చట్టపరమైన చర్యలు వెతికించుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట స్థానిక వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూత నివ్వాలి



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి 8:** ది కిర్లంపూడి ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ కలయిక గండేపల్లి మండలం మురారి దుర్గమ్మ తోటలో గురువారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులకు ఐడీ కార్డులు అందజేశారు. ఫోటో గ్రాఫర్ల విధివిధానాలపై మాట్లాడారు. ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం గుర్తించి చేయూతనివ్వాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. ముందుగా నూతనంగా ఎన్నికైన ది కిర్లంపూడి ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జట్ల చిన్న, అధ్యక్షులు అడ్డాల చక్రి, కార్యదర్శి దాడి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు కర్రి సుబ్రహ్మణ్యం, ట్రజరర్ జె.సాగర్, జాయింట్ సెక్రటరీ రవి, గౌరవ సలహాదారుడు పంది వీరబాబు, కార్యవర్గసభ్యులను సత్కరించి అభినందించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పొన్నగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తోట సూర్యసుబ్బారావు, జిల్లా కమురు జమ్మ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అడబాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com